టెండర్ నెం. 16 దరఖాస్తు వెల రు.250/-

ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి

**శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్**
**(రిజిష్టర్ నెం. 646/92)**
**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060**
**ఫోన్ నెం: 040-24066566, 24166566**
www.saisansthan.in

**శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, వైట్ క్లాత్, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు (చిన్నవి) మొదలైన వస్త్రముల సరఫరా కొరకు టెండరు.**

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, వైట్ క్లాత్, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా చేయుటకు ఆసక్తి గల హోల్‌సేల్ మరియు రిటైల్ వర్తకదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజెన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.250/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను *సంస్థాన్ వెబ్ సైట్* www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ|| 250/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్ట్ కవరులో **తేది: 30.07.2022 శనివారము సా||.6:00 గంటల లోపు** సంస్థాన్ **P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. తేది. 31.07.2022 ఆదివారము మ||.3:00 గం||లకు ఈ టెండరు తెరువబడును. ఈ టెండర్, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.**

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. **శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు (చిన్నవి) మొదలైన వస్త్రములు తేది. 01.08.2022 నుండి తేది. 31.03.2023 వరకు ఒక సంవత్సరము పాటు (12 నెలలు) ఫిక్స్‌డ్ రేటుపై సరఫరా చేయవలెను.**

3. శ్రీసాయిబాబా వారి పూజలో వినియోగించు వస్త్రముల సరఫరా ప్రతి పదిహేను (15) రోజులకు ఒకసారి సరఫరా చేయవలెను.
4. కోరిన నాణ్యత ప్రమాణము మరియు తూకము తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదైనా ఇతర కారణముల వలన శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో 24 గంటలలోపు తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణీకి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.
5. సరఫరాదారులు, మార్కెట్ ధరలకు (MRP) తమ ధరను తక్కువ లేదా ఎక్కువ శాతముతో కోట్ చేయవలెను.
6. సరఫరాదారులు, కోట్ చేస్తున్న ధర, శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సంచులు సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి.
7. సంస్థాన్ ట్రస్ట్ వారు, పర్చేజ్ ఆర్డరు ఇచ్చిన 48 గంటలలోపు, సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సంచులు సరఫరా చేయవలెను.
8. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత మరియు కొలతలను సరి చూసుకొని, శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, వైట్ క్లాత్, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రములు అందినట్టుగా ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు (DC) పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యత 24 గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
9. సంస్థాన్ ట్రస్ట్ వారు శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రములు ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన పది పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పైకము మొత్తము చెల్లించబడుతుంది.
10. సంస్థాన్ ట్రస్ట్ వారిచే చెల్లింపులకు ఇన్‌కమ్‌ట్యాక్స్ వారి నిబంధనల ప్రకారము అవసరమైన ఎడల T.D.S మినహాయించబడుతుంది.

11. సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము (48 గంటల నుండి – 7 రోజుల వరకు) లోపల నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం దరలో 10% ధరలో అపరాధ రుసుముగా మినహాయించబడుతుంది.

12. నిర్దేశించిన తేదీకి 7 రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, వైట్ క్లాత్, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా చేయలేకపోయినచో సరఫరా సంస్థవారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసే అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను స్వాధీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.

13. **GST** మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు మాత్రమే ఈ టెండర్ దాఖలు చేయుటకు అర్హులు. టెండర్ దరఖాస్తుతోపాటు, సంస్థ యొక్క **GST** రిజిస్ట్రేషన్ ఫార్మ్ మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ మరియు **PAN** నెంబర్ కాపీని జతపరచవలెను.

14. సంస్థాన్ ట్రస్ట్ వారు, సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదైనా ఇతర చట్ట విరుద్ధమైన విషయములలో సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో EMDసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.

15. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమైన నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.

16. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

17. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

18. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు **E.M.D రూ|| 2,000/-** (రూపాయలు రెండు వేలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, ఛారిటీ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.

19. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు **రూ||.250/-** (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, ఛారిటీ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తు రుసుము కొరకు అదనంగా జతపరచవలసి ఉంటుంది.

20. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులోను ఆమోదింపబడవు.

21. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు EMD డిపాజిట్‌గా ఉంచబడుతుంది.

22. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్ధుడై శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

23. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

24. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

25. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

26. గతంలో సంస్థాన్ టెండర్‌లో అనుమతి పొందిన రిటైల్ వర్తకదారులు/వివిధ సంస్థలు/ ఏజెన్సీలు-సరుకుల సరఫరాలలో/సేవలలో నాణ్యత లోపం మరియు జ్యాపం చేసిన వారు మరియు సంస్థాన్‌ట్రస్ట్‌కు బకాయిలు వున్న వారు ఈ టెండర్‌లో పాల్గొనుటకు అనర్హులు.

కార్యవర్గము

ఓం సాయి | శ్రీ సాయి | జయ జయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

(రి.నెం.646/92)
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060
ఫోన్: 24066566
www.saisansthan.in

## శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, వైట్ క్లాత్, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా కొరకు దరఖాస్తు.

ఏజెన్సీ యొక్క
యజమాని/
పాస్ సైజు ఫోటో
పాస్ పోర్టు సైజు ఫోటో

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
(కాపీ జతపరచవలెను)

4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం :
(కాపీ జతపరచవలెను)

5. ధరావత్తు మొత్తం
రూ.________________
డి.డి. నెం.___________
తేది: ________________
బ్యాంక్ : _________________
శాఖ : _________________
చెల్లుబాటు అగు తేది:

6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
అకౌంట్ దారుని పేరు _______________________________________________

బ్యాంక్ పేరు ______________________________

బ్యాంక్ బ్రాంచ్ పేరు _________________________

IFSC Code. _____________________________

(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)

నేను/మేము పైన పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, శ్రీ సాయిబాబా వారి శాలువాలు, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా కొరకు టెండర్ సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబంధనలకు లోబడి శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామా:

ఫోన్ నెం:

# సరఫరా చేయవలసిన శ్రీ సాయిబాబా వారి శాలువాలు, వైట్ క్లాత్, కండువాలు, టర్కీటవల్స్, జాకెట్ పీసులు, తెల్ల పంచెలు మొదలైన వస్త్రముల వివరములు.

*(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్‌లు, మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).*

| క్రమ సంఖ్య | పేర్లు | యూనిట్ | ధర |
|---|---|---|---|
| 1 | శాలువాలు(బాబా వారి ఫోటో ముద్రణతో ) ఫోటో ఆర్ట్‌ఫ్యాబ్రిక్ | per 2 mtr | |
| 2 | శాలువాలు(బాబా వారి ఫోటో ముద్రణతో ) ఆర్ట్‌ఫ్యాబ్రిక్ | per 1 mtr | |
| 3 | టర్కీ టవల్స్ (white) 30”X60” సైజ్ | Per 1 No | |
| 4 | బాబా వారి వైట్ క్లాత్ (తెల్లనిది) కాటన్ | per 3 mtrs | |
| 5 | శ్రీసత్యనారాయణవ్రతవ ముల కొరకు చిన్న షెల్లాలు (తెల్లవి) Cotton, 3’*2’ | per 1 No | |
| 6 | బ్లౌజ్ పీసెస్ 80 cms (నలుపు రంగు సరఫరా చేయరాదు). | per 1 No | |
| 7 | డస్టర్ క్లాత్(బాబా గద్దెపై శుభ్రం చేయుటకు) | per 1 mtr | |
| 8 | టర్కీ నాప్‌కిన్ | Per 1 Dozen | |
| 9 | కండువాలు | per 1 No<br>పొడవు=162 cm<br>వెడల్పు= 60 cm | |

తేది:

సంతకము

(స్టాంపు వేయవలెను)